వృత్తి శిక్షణకు దరఖాస్తులు

మామిళ్లగూడెం, డిసెంబర్ 28 : జిల్లాలోని మైనార్టీ వర్గాలు రానున్న జనవరి 6వ తేదీలోపు వృత్తి శిక్షణకు దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా మైనార్టీ సంక్షేమాధికారి సత్య నారాయణ శనివారం ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర మైనార్టీస్ ఫైనాన్స్ కార్పొ రేషన్ ఆధ్వర్యంలో జిల్లాలోని అర్హులైన మైనార్టీలు ముస్లిం, సిక్కు, బౌద్దులు, జైనులు, పార్సీకులకు వివిధ రంగాలలో వృత్తి శిక్షణ అందిస్తుందని పేర్కొన్నారు. జిల్లాలోని 18 నుంచి 35 ఏళ్లలోపు ఇంటర్ ఆపైన విద్యను అభ్యసించిన వారు దరఖాస్తులు చేసుకో వాలని సూచించారు. ఎంపిక చేసిన అభ్యర్థులకు హార్డ్‌వేర్ నెట్‌వర్కింగ్, ఫ్రంట్ ఆఫీస్ ఎగ్జిక్యూటివ్ రంగాల్లో మూడు నెలలపాటు శిక్షణ అందిస్తారని తెలిపారు. ఆసక్తిగల మైనార్టీ అభ్యర్థులు నిర్దేశిత గడువులోపు తమ దరఖాస్తులను జిల్లా సమీకృత కార్యాల యాల సముదాయంలోని మైనార్టీ సంక్షేమశాఖ జిల్లా కార్యాలయంలో అందించాలని సూచించారు. పూర్తి వివరాలకు 9704003002కు సంప్రదించాలని తెలిపారు.

దరఖాస్తుల ఆహ్వానం

ఖమ్మం సిటీ, డిసెంబర్ 28 : జిల్లా వైద్యారోగ్యశాఖ పరిధిలోని ఎన్‌హెచ్‌ఎం విభా గంలో 19 ఎంఎల్‌హెచ్‌పీ పోస్టులు, మూడు బీడీకే మెడికల్ ఆఫీసర్ పోస్టులను తాత్కా లిక, కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ పద్ధతిలో భర్తీ చేయన్నామని జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ కళావతిబాయి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంబీబీఎస్, బీఏ ఎంఎస్, బీఎస్సీ నర్సింగ్, జీఎన్‌ఎంతోపాటు ఆరు నెలలు బ్రిడ్జికోర్సు పూర్తి చేసిన స్టాఫ్ నర్సుల నుంచి దరఖాస్తులు కోరుతున్నామన్నారు. ఖాళీల వివరాలు, విద్యార్హతలు ప్రభుత్వ వెబ్‌సైట్ https://khammam,telangana,gov.in/ లో వివరాలు తెలు సుకుని ఈ నెల 30వ తేదీ ఉదయం 10:30 గంటల నుంచి జనవరి 3వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. https://khammam,telangana,gov.in/ ఇవ్వబడిన ఆఫ్‌లైన్ దరఖాస్తులో వివ రాలను పూర్తి చేసి, అవసరమైన సర్టిఫికెట్స్ జిరాక్స్ కాపీలు జతపరిచి డీఎంహెచ్‌వో కార్యాలయంలో అందజేయాలని కోరారు.

రేపు ప్రతిభా పాటవ పరీక్ష

ఖమ్మం ఎడ్యుకేషన్, డిసెంబర్ 28: జిల్లా సాంఘికశాస్త్ర ఫోరం ఆధ్వర్యంలో ఈ నెల 30వ తేదీన జిల్లాలోని అన్ని మండల కేంద్రాల్లో మండలస్థాయి ప్రతిభా పాటవ పరీక్ష నిర్వహిస్తున్నామని ఫోరం అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు కృపాబాలానందం, చంద్రశే ఖర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

పీడీఎస్‌యూ నగర కమిటీ ఎన్నిక..

ఖమ్మం ఎడ్యుకేషన్, డిసెంబర్ 28: పీడీఎస్‌యూ నగర కమిటీ నూతన అధ్యక్షులు శ్రీని వాస్, ప్రధాన కార్యదర్శి యశ్వంత్‌లు ఎన్నికైనట్లు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వంగూరి వెంకటేశ్ తెలిపారు. ఉపాధ్యక్షుడు నసీర్, ప్రసాద్, సహాయ కార్యదర్శులు చంద్ర శేఖర్, వెంకటేశ్, కోశాధికారి ప్రణయ్‌తోపాటు 9మందితో కూడిన కమిటీని ఎన్నుకున్నారు.

మేలు జాతి పశువులతో మంచి లాభాలు

పశువులకు వైద్య చికిత్స చేస్తున్న వైద్యులు

కూసుమంచి (నేలకొండపల్లి), డిసెంబర్ 28: మేలు జాతి పశువులతో రైతులకు మంచి లాభాలను తెచ్చి పెడుతుందని పశు వైద్యులు డాక్టర్ భువనేష్ అన్నారు. శనివారం మండలంలోని మండ్రాసుపల్లిలో పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహిం చారు. 50 గేదెలకు గర్భకోశ చికిత్స చేశారు. ఈ సందర్భంగా రాజేశ్వరపురం డాక్టర్ భువ నేశ్ మాట్లాడుతూ రైతులు గ్రామాల్లో గోపాలమిత్ర సేవలు వినియోగించుకోవాలని కోరారు. లేగదూడల పోటీలు నిర్వహించారు. ఎక్కువ పాలు ఇచ్చే 5 గేదెలను గుర్తించి వారి ఇండ్ల వద్దకు వెళ్లి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో గ్రామస్తులు నెల్లూరి వెంకటేశ్వర్లు, అప్పారావు, భాస్కర్‌రావు, శ్రీనివాసరావు, గండా గోవిందరావు, సూపర్ వైజర్ శంకరయ్య, గోపాలమిత్ర తాజ్‌పాషా, నరేశ్, పాండురంగయ్య పాల్గొన్నారు.

ప్రజా ఉద్యమాలను బలపర్చాలి: నున్నా

వైరాటౌన్, డిసెంబర్ 28: ప్రజల పక్షాన పోరాడుతున్న సీపీఎం ప్రజా ఉద్యమాలను ప్రజలు, శ్రేయోభిలాషులు బలపరిచి, పార్టీ విస్తరణకు సహకరించాలని జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు అన్నారు. శనివారం వైరా బోడేపూడి వెంకటేశ్వరరావు భవనంలో తాళ్లపల్లి కృష్ణ అధ్యక్షతన జరిగిన సీపీఎం వైరా డివిజన్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. నియోజకవర్గ పరిధిలో ప్రజా సమస్యలపై పోడు రైతులు, కార్మికులు, మహిళలు అన్ని వర్గాల ప్రజల పక్షాన సీపీఎం పోరాడిందని అన్నారు. జనవరి మూడో వారంలో జరిగే పార్టీ రాష్ట్ర మహాసభల విజయవంతం కోసం అందరూ సహకరించా లని కోరారు. సమావేశంలో వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం, నాయకులు బొంతు రాంబాబు, సుంకర సుధాకర్, కొండబోయిన నాగేశ్వరరావు, దుగ్గి కృష్ణ, చింత నిప్పు చలపతిరావు, దొంతబోయిన నాగేశ్వరరావు, చెరుకుమల్లి కుటుంబరావు, కె.నరేంద్ర, బాణాల శ్రీనివాసరావు, అంబటి శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

అందుబాటులో డీఏపీ ఎరువు

మధిర రూరల్, డిసెంబర్ 28: మండలంలోని దెందుకూరు సొసైటీలో డీఏపీ ఎరువు అందుబాటులో ఉందని సొసైటీ చైర్మ న్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం డీపీఏ కట్ట ధర రూ.1350 ఉందని, కొత్తగా వచ్చిన కాంప్లెక్స్ ఎరువులు ధరలు పెరిగా యని అన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ప్రకటన

ఇందుమూలముగా నాక్షయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **వైరా బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్ట్రర్ తనఖా చేయించుకొని **గుమ్మల నాగమణి**, W/o : నాగరాజు (లేటు), వయస్సు : 37 సం॥లు, నివాసం : ఇ.నెం. 3-29/15/3, కొణిజర్ల గ్రామము, కొణిజర్ల మండలం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, కైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **5** రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్షయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి : ఖమ్మం రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్ వైరా సబ్ రిజిస్ట్రార్ వారి అధికార పరిధిలో ఖమ్మం జిల్లా పరిషత్, కొణిజర్ల మండల పరిషత్, కొణిజర్ల గ్రామపంచాయితీలో చేరిన కొణిజర్ల గ్రామ రెవిన్యూకు చెందిన నివేశన స్థలము విస్తీర్ణము చ॥గ॥ 148-92లు. ఇందుకు సరియగు చ॥మీ॥ 124-51లు. అందు గల ఇ.నెం. 3-60/2గా గల గృహము యొక్క ఆర్.సి.సి. నిర్మాణ వైశాల్యము చ॥అ॥ 288-00లు. అట్టి గృహము యొక్క వయస్సు 18 సం॥లు వార్షిక అద్దె రూ.12,000/-లు. అందుగల విద్యుత్ సర్వీస్ మీటర్ మరియు గ్రామపంచాయితీ వారి నీటిపంపు యుక్తముగా **డాక్యుమెంట్ నెం.3859/2024**గల గృహసహిత నివేశన స్థలమునకు హద్దులు, షెడ్యూలాస్తిలో అనిర్దిష్టమైన 1/2 వాటాలు : **తూర్పు:** కొణిజర్ల నుండి బస్నాపురం వేళ్ళు రోడ్డు, **పడమర :** దుగ్గాల గోపయ్య గారి స్థలము, **ఉత్తరం :** ముగిలి నాగేశ్వరరావు గారి స్థలము, **దక్షిణం :** గువ్వల భద్రయ్య గారి స్థలము.

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

జూనియర్ కళాశాలకు ఇన్వర్టర్ అందజేత

వైరాటౌన్, డిసెంబర్ 28: ఏన్కూరు ప్రభుత్వ జూనియర్ కళా శాలకు ఏన్కూరుకు చెందిన ప్రముఖ వైద్యులు శెట్టిపల్లి నాగేశ్వరరావు, శైలజ దంపతులు శెట్టిపల్లి నారా యణ, బసవమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఇన్వర్టర్‌ను శనివారం అందజేశారు. తొలుత మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్‌కు నివాళి అర్పిం చారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మీటకోటి సింహాచలం, అధ్యాపక సిబ్బంది కృష్ణప్రసాద్, బాబులాల్, ఐవీ.రావు, విజయలక్ష్మి, రమాదేవి, రాజన్న, కిశోర్‌బాబు, సాంబశివ రావు, అధ్యాపకేతర సిబ్బంది, బ్రహ్మయ్య, లావణ్య, మస్తాన్, శ్రీని వాస్, సుహాసిని పాల్గొన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

WANTED

★ఒమేగా హోంకేర్ నందు వృద్ధులను, పేషెంట్లను, పిల్లలను చూసుకొనుటకు, ఇంటిపని, వంటపని చేయుటకు వర్కర్లు, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 20K. 8977639662 / 8977639663.
NT-338986-All

LAND FOR SALE

★ గరికపాడు గ్రామంలో (APCRDA West Zone) 2 ఎకరాల వ్యవసాయ భూమి అమ్మకం. వెంచర్లకు అనువైనది. NH-65కు 900 మీటర్లు. ఎకరం: Rs. 75 లక్షలు. 9908271237.
NT-338988

పేరు మార్పు

శ్రీనివాస్ మాశోతు (పాత పేరు), S/o. మాశోతు చక్రం, 16 సం॥లు, R/o. బిక్కుతండ సోములగూడెం, పాల్వంచ మం॥, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. తెలంగాణ రాష్ట్రం. అను నా పేరును **మాశోతు విష్ణేష్** (కొత్త పేరు), S/o. మాశోతు చక్రంగా మార్చుకున్నాను.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ముగిసిన గ్రామ పంచాయతీ వర్కర్ల సమ్మె

బోనకల్లు: నిరసన వ్యక్తం చేస్తున్న మల్టీపర్పస్ వర్కర్లు, కారేపల్లి:సమ్మె చేస్తున్న జీపీ కార్మికులు

కూసుమంచి (నేలకొండపల్లి), డిసెంబర్ 28: గ్రామ పంచాయితీల్లో పని చేస్తున్న సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించాలని, ఉద్యోగాలు పర్మినెంట్ చేయాలని, పెండింగ్ జీతాలు విడుదల చేయాలని కోరుతూ నేలకొం డపల్లిలో పంచాయతీ వర్కర్ల టోకెన్ సమ్మె శనివారం ముగిసింది. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఎస్‌కే రహ్మతుల్లా, ఉపాధ్యక్షుడు వంగూరి నాగరాజు, కార్య దర్శి కొత్తపల్లి నాగరాజు, సభ్యులు ఏదబాబు, శ్రీకాంత్, వీరబాబు, ఉపేందర్ పాల్గొన్నారు.

బోనకల్లులో..

బోనకల్లు, డిసెంబర్ 28: ఐదు నెలలుగా పెండిం గ్‌లో ఉన్న గ్రామపంచాయతీ మల్టీపర్పస్ వర్కర్ల జీతాలు తక్షణమే ఇవ్వాలని సీపీఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో గ్రామపం చాయతీ మల్టీపర్పస్ వర్కర్ల యూనియన్‌తో కలిసి ఆయన నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్ర మంలో సీపీఐ మండల సహాయ కార్యదర్శులు జక్కుల రామారావు, ఆకెన పవన్, మల్టీపర్పస్ వర్కర్లు షేక్ ఖాసీం, మరీదు పుల్లయ్య, బోయిన ప్రసాద్, కొమ్ము లక్ష్మయ్య, గార్లపాటి నాగరాజు, బొడ్డుపల్లి సైదులు తదితరులు పాల్గొన్నారు.

కారేపల్లిలో..

కారేపల్లి, డిసెంబర్ 28: తమ సమస్యలను పరిష్కరిం చాలని డిమాండ్ చేస్తూ గ్రామపంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మె శనివారం ముగిసింది. మండల పరిషత్ కార్యాలయం ఎదుట ఏర్పాటు చేసిన సమ్మె శిబిరంలో జీపీ కార్మికుల సంఘం నాయకుడు షేక్ హుస్సేన్ మాట్లా డుతూ ప్రభుత్వం జీపీ కార్మికులను రెగ్యులర్ చేసి కనీస వేతనం ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో నాయకులు శాతురాజుపల్లి నాగేశ్వరరావు, కొమరయ్య, శ్రీను, మురళి, చైతన్య, నాగేశ్, రాంబాబు, వెంకన్న, ఉమ, మంగ మ్మ, కోటేశ్, యాదగిరి, ఉపేందర్, హిట్లర్ పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల సర్వేను పూర్తి చేయాలి

గంగారంలో పర్యటిస్తున్న అదనపు కలెక్టర్ శ్రీజ

సత్తుపల్లి, డిసెంబర్ 28: ఇందిరమ్మ ఇళ్ల సర్వే ప్రక్రియను నిర్ధేశిత సమయంలో పూర్తి చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ టీ.శ్రీజ అన్నారు. శనివారం మండ లంలోని గంగారంలో అధికారులు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వే ప్రక్రియను ఆమె పరి శీలించారు. అనంతరం మాట్లాడుతూ.. అధికారులు సర్వే సమయంలో అడిగిన సమా చారం, డాక్యుమెంట్లు అందించాలన్నారు. ఇంటికి వచ్చిన ఎన్యుమరేటర్లతో సహక రించి అడిగిన పూర్తి సమాచారం తెలపాలన్నారు. లక్ష్యం మేరకు ప్రతిరోజూ సర్వే పూర్తి చేయాలని ఆదేశించారు. అదేవిధంగా గ్రామపంచాయతీలో ఇంటి పన్నుల వసూళ్లు నూరుశాతం త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఆమె వెంట డివిజనల్ పంచాయతీ అధికారి రాంబాబు, ఎంపీడీవో నాగేశ్వరరావు, కార్యదర్శి ఉన్నారు.

వివేకానంద స్ఫూర్తితో ముందుకు సాగాలి

పట్టణంలో ప్రదర్శన నిర్వహిస్తున్న రామకృష్ణ మఠం బాధ్యులు, విద్యార్థులు

సత్తుపల్లిటౌన్, డిసెంబర్ 28: భారతదేశ ఖ్యాతిని ప్రపంచ దేశాలకు చాటిన స్వామి వివేకానందుని స్ఫూర్తితో విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలని రామకృష్ణ మఠం హైద రాబాద్ శాఖ అధ్యక్షుడు స్వామి బోధమయానందజీ తెలిపారు. రామకృష్ణ వివేకానంద భావ ప్రచార పరిషత్ 6వ భక్త సమ్మేళనం మొదటిరోజు కార్యక్రమం శనివారం స్థానిక మాధురి ఫంక్షన్‌హాల్‌లో ప్రారంభమైంది. ఈ సందర్భంగా బస్టాండ్‌సెంటర్ నుంచి సభా వేదిక వరకు రెండు వేల మంది విద్యార్థులతో నిర్వహించిన ప్రదర్శనను ఎమ్మెల్యే డాక్టర్ రాగమయి ప్రారంభించారు. అనంతరం విద్యార్థులచే యువ సమ్మేళనం నిర్వహించారు. శ్రీరామకృష్ణ వివేకానంద భావజాలం జీవిత చరిత్రకు సంబంధించిన సాంస్కృతిక కార్య క్రమాలు అలరించాయి. విద్యార్థులు, ఆధ్యాత్మిక సంస్థల బాధ్యులు పాల్గొన్నారు.

చెస్‌లో డీపీఎస్ విద్యార్థి సత్తా

విద్యార్థిని సాత్విక్‌శ్రీసాయిని అభినందిస్తున్న డీపీఎస్ చైర్మన్ రవీందర్‌రెడ్డి

ఖమ్మం ఎడ్యుకేషన్, డిసెంబర్ 28 : ఖమ్మం నగరంలోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌కి చెందిన విద్యార్థి సాత్విక్‌శ్రీసాయి అండర్-13 విభాగంలో చెస్ రాష్ట్రస్థాయి పోటీల్లో సత్తా చాటినట్లు చైర్మన్ కడారి రవీందర్‌రెడ్డి తెలిపారు. గుంటూరులో జరిగిన పోటీల్లో విజేతగా నిలిచాడన్నారు. జిల్లాస్థాయి పోటీల్లో మొదటిస్థానంలో నిలిచి గోల్డ్‌మెడల్ సాధించాడన్నారు. ప్రిన్సిపాల్ నిధిరాజ్‌గుప్తా, ఉపా ధ్యాయులు విద్యార్థిని శనివారం అభినందించారు.

డిగ్రీ పరీక్షా కేంద్రాల తనిఖీ

ఖమ్మం ఎడ్యుకేషన్, డిసెంబర్ 28 : కాకతీయ యూనివర్సిటీ పరిధిలోని డిగ్రీ కళాశాలల్లో నిర్వ హిస్తున్న డిగ్రీ పరీక్షలు జరుగుతున్న తీరును శని వారం కేయూ పరీక్షల విభాగం కంట్రోలర్ ప్రొఫె సర్ రాజేందర్ తనిఖీ చేశారు. ఖమ్మం నగరం లోని కవితా మెమోరియల్, పీజీ కళాశాలను సందర్శించారు. పరీక్షలు పకడ్బందీగా నిర్వహిం చాలని సూచించారు.

విద్యార్థులకు బ్యాగులు అందజేత

ఖమ్మం రూరల్, డిసెంబర్ 28: మండలంలోని తల్లంపాడు గ్రామంలో ఉన్న ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు చేయుత ఫౌండేషన్ సహాయంతో జిల్లా సీఎంవో రాజశేఖర్ శనివారం విద్యార్థులకు బ్యాగులు అందజేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్ బాధ్యులు ముత్తినేని సురేశ్, చంద్రకాని నవీన్, పులిపాటి నాగేశ్వరరావు, పాఠశాల ఉపాధ్యా యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

అల్లుడిపై మామ దాడి

మామిళ్లగూడెం, డిసెంబర్ 28 : తనకు ఇష్టం లేకుండా తన బిడ్డను ప్రేమ వివాహం చేసుకున్నా డని అల్లుడిపై మామ దాడిచేసిన ఘటన ఖమ్మం నగరంలో శనివారం చోటుచేసుకుంది. వివరాల్లో కెళ్తే.. కూసుమంచి మండలం నాయకన్‌గూడెం సమీపంలోని సీతలతండాకు చెందిన గుగులోత్ అశోక్ ఖమ్మం నగరంలోని ఓ మొబైల్‌షాపులో పనిచేస్తున్నాడు. 9నెలల క్రితం నేలకొండపల్లి మండలం చెరువుమాదారం సమీపంలోని అజ య్‌తండాకు చెందిన బానోత్ మానసతో మొబైల్ షాపు వద్ద పరిచయం ఏర్పడింది. మానస హైద రాబాద్‌లో ఇంజినీరింగ్ మొదటి సంవత్సరం చదువుతుండగా వీరి ఇద్దరు కొద్దినెలలుగా ప్రేమించుకుంటున్నారు. గత నవంబర్ 8వ తేదీన బలపాలలోని ఓ ఆలయంలో వివాహం సైతం చేసుకున్నారు. తరువాత ఇద్దరు కూసుమంచి పోలీస్‌స్టేషన్‌ను ఆశ్రయించారు. ఇద్దరు మేజర్లు కావడంతో వారిని ఏమి అనవద్దని తల్లిదండ్రు లకు పోలీసులు కౌన్సిలింగ్ ఇచ్చారు. ఇటీవల మానసకు కడుపులో చిన్నగడ్డ అయి నొప్పితో బాధపడుతుండడంతో అశోక్ ఖమ్మంలోని ఓ ఆసుపత్రికి తీసుకొచ్చాడు. శనివారం ఆసుపత్రి వద్దకు వచ్చిన మానస తండ్రి వెంకటేశ్వరరావు కోపంతో రిసెప్షన్ వద్ద ఉన్న స్పిరిట్ సీసా తీసు కుని ఒక్కసారిగా అశోక్ తలపై కొట్టాడు. గాయప డిన అశోక్‌ను వేరే ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై ఖమ్మం రెండో సీఐ బాలకృష్ణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

క్రైస్తవులకు ప్రేమవిందు

పెనుబల్లి: వినుకొండ శ్రీనివాస్ దంపతులను సత్కరిస్తున్న సంఘస్తులు, తహసీల్దార్‌ను సత్కరిస్తున్న క్రైస్తవులు

సత్తుపల్లిటౌన్, డిసెంబర్ 28: పట్టణంలోని లక్ష్మీప్రసన్న ఫంక్షన్‌హాల్‌లో క్రిస్మస్ పండుగ సందర్భంగా ఫాదర్లు, క్రైస్త వులకు రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి ప్రేమవిందు ఇచ్చారు. కార్యక్రమాన్ని ఎమ్మెల్యే మట్టా రాగ మయి, కాంగ్రెస్ నాయకుడు డాక్టర్ మట్టా దయానంద్ ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో సత్తుపల్లి ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్, మున్సిపల్ వైస్‌చైర్మన్ తోట సుజలారాణి, కౌన్సిలర్లు, ఎన్‌సీసీ అధ్యక్షులు అలవాల కరుణాకర్, హోప్ మినిస్ట్రీస్ నిర్వాహకులు శ్యాముల్ జాషువా, క్రైస్తవులు పాల్గొన్నారు.

పెనుబల్లిలో..

పెనుబల్లి, డిసెంబర్ 28: స్థానిక బీరెల్లి వరప్రసాద్ చర్చిలో క్రైస్తవ కుటుంబాలకు శనివారం ఏర్పాటు చేసిన ప్రేమవిందును తహసీల్దార్ గంటా ప్రతాప్ ప్రారంభిం చారు. బీరెల్లి వరప్రసాద్, కే.దేవదానం, డేవిడ్‌పాల్, బీ.సుధీర్‌బాబు, ఎం.ప్రశాంత్‌కుమార్, పేతురు, విజయ్, చాట్ల నాగేశ్వరరావు, ఎం.వేణుపాల్ పాల్గొన్నారు.

ఆర్‌సీఎం చర్చిలో..

పెనుబల్లి, డిసెంబర్ 28: కల్లూరు మండలంలోని తాళ్లూ రువెంకటాపురం గ్రామంలోని రెండు ఆర్‌సీఎం చర్చిల్లో సం ఘస్తుల ఆధ్వర్యంలో సంఘస్తులు శనివారం ప్రేమవిందు ఏర్పాటు చేశారు. పెద్దకోరుకోండి విచారణ గురువులు ఫాద ర్ జోజికి, ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ భద్రాద్రి కొత్త గూడెం, ఖమ్మం జిల్లాల అధ్యక్షులు వినుకొండ శ్రీనివాసరా వు దంపతులను శాలువాలతో సత్కరించారు. కార్యక్రమం లో కందిమళ్ల సామేలు, పారా ప్రకాశం, వినుకొండ జయ రాజు, వినుకొండ రాంబాబు, మర్కకట్ల రామారావు, విను కొండ సుందర్‌రావు, మర్కకట్ల డేవిడ్, పారా అనిల్, పారా చైతన్య, బీరెల్లి రామకృష్ణ, గోపాలమిత్ర కందిమళ్ల విజయభా స్కర్, కందిమళ్ల పుల్లారావు, జోజి, ప్రకాశ్ పాల్గొన్నారు.

తప్పుడు ప్రచారం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి

పోలీసులకు ఫిర్యాదు చేస్తున్న నాయకులు

వైరాటౌన్, డిసెంబర్ 28: రాష్ట్రంలోని కాంట్రాక్ట్ లెక్చ రర్‌లు, ఉద్యోగుల క్రమబద్ధీకరణపై హైకోర్టు ఇచ్చిన తీర్పును మిస్ ఇన్ఫర్మేషన్ మిస్ ఇంటర్ప్రిటేడ్ చేస్తూ ప్రభుత్వ అధికారులను ప్రభుత్వానికి, సామాజిక మాధ్య మాల్లో తప్పుడు ప్రచారం చేస్తున్న వారిపై ప్రభుత్వ విద్యా రంగ పరిరక్షణ సమితి అధ్యక్ష, కార్యదర్శులు జై సైదులు రెడ్డి, వేముల శేఖర్ శనివారం వైరా పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలంగాణ గెజిటెడ్ జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కొప్పిశెట్టి సురేశ్ తెలిపారు. రాష్ట్రంలో కాంట్రాక్ట్ ఉద్యోగులు, లెక్చ రర్ల క్రమబద్ధీకరించేందుకు 2016లో అప్పటి ప్రభుత్వం జీవో 16 జారీ చేసిందన్నారు. గతంలో సుప్రీంకోర్టులో క్రమబద్ధీకరణపై సానుకూలమైన తీర్పు రావడంతో 2023 మే నెలలో కాంట్రాక్ట్ లెక్చరర్ ఉద్యోగులను క్రమబద్ధీకరిం చడం జరిగిందని తెలిపారు. అనంతరం క్రమబద్ధీకరణపై కొంతమంది హైకోర్టులో కేసులు వేయగా హైకోర్టు తుది తీర్పునిస్తూ ఇప్పటివరకు క్రమబద్ధీకరణ జరిగిన వారిని తొలగించవద్దని, భవిష్యత్తులో కాంట్రాక్ట్ ఉద్యోగులు జీవో 16ప్రకారం క్రమబద్ధీకరించవద్దని తీర్పునివ్వడం జరిగిం దని తెలిపారు. కార్యక్రమంలో ప్రముఖ హైకోర్టు లాయర్ వినయ్‌కుమార్, ఖమ్మం జిల్లా టీజీజేఎల్‌ఏ 475 అధ్యక్ష, కార్యదర్శులు కొండ వినోద్‌బాబు, గుమ్మడి మల్లయ్య, రాష్ట్ర కౌన్సిలర్ కంచర్ల శ్రీకాంత్, ప్రముఖ వాగ్గేయకా రుడు, వెంకటమత్యం, ఈశ్వరరావు పాల్గొన్నారు.

అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలి

ఖమ్మం, డిసెంబర్ 28 : ఖమ్మం నియోజకవర్గ పరి ధిలో రాజకీయాలకు అతీతంగా ఇందిరమ్మ పథకం ద్వారా అర్హులందరికీ ఇంటిస్థలాలు, ఇళ్లు కట్టుకోవడా నికి ఒకేసారి ఐదు లక్షలు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం ఖమ్మం కార్పొరేషన్ కమిష నర్‌కు సీపీఐ(ఎం) పార్టీ ఖమ్మం డివిజన్ కమిటీ ఆధ్వ ర్యంలో వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా డివిజన్ సెక్రటరీ వై.విక్రమ్ మాట్లాడుతూ ప్రజాపాల నలో దరఖాస్తులు చేసిన వారిలో కొద్దిమందికి ఆన్‌లైన్ చేయకపోవడంతో వారిని సర్వే నుంచి మినహాయింపు ఇవ్వడం సరికాదని అన్నారు. మరోసారి దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం ఇచ్చి వాటిని కూడా ఇంది రమ్మ పథకం కింద సర్వే నిర్వహించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు ఎంఏ జబ్బార్, ఎస్.నవీన్‌రెడ్డి, దొంగల తిరుపతిరావు, షేక్ మీరా సాహిబ్, కార్పొరేటర్ ఎల్లంపల్లి వెంకట్రావు, శ్రీనివాసరావు, సుదర్శన్, నాగులుమీరా పాల్గొన్నారు.

వ్యక్తిత్వ వికాసంపై అవగాహన

మాట్లాడుతున్న ఎల్ నవీనజ్యోతి

వైరాటౌన్, డిసెంబర్ 28: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు ప్రిన్సిపాల్ ఎల్.నవీనజ్యోతి వ్యక్తిత్వ వికాసంపై అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్ర మంలో హార్ట్‌ఫుల్‌నెట్ ట్రైనీ మమత, ఎన్ఎస్ఎస్ పీవో బీ.ఈశ్వరరావు, తెలుగు అధ్యాపకులు, బాలికల కౌన్సిలర్ స్వప్న, ఎకనామిక్స్ లెక్చరర్స్, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ఢిల్లీ పబ్లిక్‌స్కూల్ విద్యార్థుల పొలంబాట

వరి నాటు వేసే విధానాన్ని విద్యార్థులకుచూపిస్తున్న అధికారులు

కొణిజర్ల, డిసెంబర్ 28: ఖమ్మం నగరానికి చెందిన ఢిల్లీ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు శనివారం మండలంలోని మునగాలలో పొలం బాట పట్టారు. గ్రామంలోని చెరుకుమల్లి కృష్ణ వరి పొలంల